# ఇది సినిమా కథ

## మల్లాది వెంకట కృష్ణమూర్తి

ఇంద్రనాథ్ అందంగా వుంటాడు. కండలు తిరిగిన శరీరం. ఆరడుగుల ఎత్తు, నల్లటి నొక్కుల జుట్టు.

ఇంద్రనాథ్‌కు వివాహం అయింది. ఇద్దరు పిల్లలుకూడా. ఆ సంగతి తెలిసినా అనేకమంది ఆడపిల్లలు అతనితో పరిచయం పెంచుకున్నారు.

మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తూండటం వల్ల ఎప్పుడూ ట్రిమ్‌గా వుంటాడు. నలగని తెల్లటి పేంట్‌లోకి తెల్లటి షర్ట్‌ని టక్‌చేసి. ఏటవాలు గీతలున్న టై కట్టుకుని మొహంమీద చెదరని చిరునవ్వుతో హుందాగా వుంటాడు.

అతని భార్య తరచు అతన్ని హెచ్చరిస్తూంటుంది — ఆడపిల్లలకి దూరంగా వుండమని.

ఇంటివాళ్ళ ఇద్దరు అమ్మాయిలు, ఆ అమ్మాయిల స్నేహితురాళ్ళు, సందుచివర వుండే డాక్టర్‌గారి కూతుళ్ళు తరచు విష్ చేస్తూంటారు.

ఇంద్రనాథ్ శ్రీరామ చంద్రుడు కాడు. కాని వాళ్ళతో సాన్నిహిత్యం అట్టేదూరం వెళ్ళకుండా జాగ్రత్త పడతాడు. కారణం, తన భార్యకి తెలిసే అవకాశాలు ఎక్కువ.

భార్య అంటే అమితప్రేమ. ఆమె బా పడటం అతనికి నచ్చదు. కాబట్టి ప్‌లకి వెళ్ళినప్పుడు తనే ఆడవాళ ో పరిచయం చేసుకునే ప్రయత్ ం చేస్తాడు.

హై ాబాద్ తరచు వస్తూంటాడు. ఆరోజు సాయంత్రం రౌండ్స్ పూర్తిచేసుకుని అబిడ్స్ ప్రాంత ో వున్న ఓ సినిమా థియేట ో హిందీ సినిమా చూడటానికి ్ళాడు.

అప ు చూసాడు ఆ అమ్మాయిని. న్నగా తెల్లగా నాజూగ్గా వుంది. ఒంటి రంగునుబట్టి, చీర కట్టిన ీరునిబట్టి ఆమె సింధీ అమ్మా ా లేదా పార్సీ అమ్మాయో అయివ ఉచ్చనుకున్నాడు.

ఆ ్మాయికూడా ఇంద్రనాథ్ వంక ూసింది. ఇంద్రనాథ్ ఆ అమ్మా ు వంకే చూస్తున్నా తల తిప్పుక ేదు. కళ్ళు వాల్చింది కొన్ని క్షణాల తర్వాత కళ్ళెత్తి మళ్ళీ అతనిః క చూసింది. ఇంద్రనాథ్ ఇంకా తనవంకే చూస్తూండటం వల్ల ః ళ్ళీ కళ్ళు దించుకుంది.

ఇ దనాథ్ క్యూలో చివరిదాకా వచ్చి ుకింగ్ విండోలో టిక్కెట్టు కొను ుక్కునేదాకా దొంగచూపులు చూస్తూనే వుంది అతని వంక.

ఇంద్రనాథ్ ఆ అమ్మాయి తన వైపు చూస్తున్నప్పుడు ఓసారి మృదువుగా నవ్వాడు.

వెంటనే సిగ్గుతోతలవాల్చుకుంది. కొన్ని నిముషాల తర్వాత తలెత్తి చూసి ధైర్యంగా నవ్వింది ఇంద్రనాథ్ కళ్ళలోకిచూసి. తర్వాత మళ్ళీ సిగ్గుగా చటుక్కున తల దించేసుకుంది.

ఇంటర్వెల్‌లో ఇంద్రనాథ్ ధైర్యంచేసి పలకరించాడు ఆ అమ్మాయిని.

"హలో! యుఆర్ స్వీట్"

"థాంక్యూ"

వినిపించీ వినిపించకుండా సన్నగా చెప్పింది.

"నాపేరు ఇంద్రనాథ్" ఇంగ్లీష్‌లో చెప్పాడు.

బదులుగా ఆ అమ్మాయి తన పేరు చెప్తుందనుకున్నాడు. కాని చెప్పలేదు. హాల్లోకి వెళ్ళిపోయింది. మధ్యలో ఓసారి వెనక్కి తిరిగి చూసింది. చిన్నగా నవ్వింది.

ఇంద్రనాథ్ ఇంటర్వెల్ తర్వాత సినిమా మీద కేంద్రీకరించలేక పోయాడు మనస్సుని. ఆ అమ్మాయి గుండెని తొలుస్తోంది.

తనంటే ఇష్టపడిందని స్పష్టంగా తెలిసిపోతోంది. ఇంటిదాకా వెంబడించాలా వద్దా అని ఆలోచిస్తున్నాడు.

పాతికేళ్ళదాకా వుంటాయి. చక్కటి అవయవ సౌష్టవం. పెళ్ళయి వుంటుందనుకున్నాడు ఇంద్రనాథ్.

సినిమా అయాక లేచి బయటకి నడిచాడు. ఆ అమ్మాయివైపు నడిచాడు, ఆమె బయటకి రాగానే.

"హలో మళ్ళీ ఎలా కలిసేది?"

"రేపు వుదయం పదిన్నరకి జి.పి.ఓ దగ్గర వుండండి".

"మీరు వస్తారా?"

"తప్పకుండా."

"మీపేరు?"

"రేపు చెప్తాను."

ఆమె వెంటే నడుస్తున్నాడు మాట్లాడుతూ. ఆనందంతో ఇంద్రనాథ్ గుండె వేగంగా కొట్టుకుంటోంది.

"తప్పక వస్తారా?"

"ఆ ప్రశ్న మిమ్మల్ని నేనడగాలి. ఇంక నావెంట రాకండి. తెలిసినవాళ్ళు చాలామందివున్నారు."

టేక్సీ ఎక్కింది ఆ అమ్మాయి. వెళ్ళిపోతున్న టేక్సీవంక చూసాడు. తర్వాత నాంపల్లిలోని తన లాడ్జ వైపు నడవసాగాడు.

మర్నాడు మళ్ళీ డాక్టర్స్ దగ్గరకి రౌండ్స్ వెళ్ళాలి. ఊరికే తనని ఏడిపించడానికిరమ్మనిచెప్పిందేమో? లేదా నిజంగా రావాలని చెప్పినా రేపు వుదయానికల్లా మనసు మార్చుకుంటుందేమో?

రాకపోతే??

ఈ మహానగరంలో ఎక్కడ వుంటుందో తెలియదు. మళ్ళీ తారసపడుతుందనే ఆశకూడా లేదు.

బిర్లామందిర్‌లో వున్న వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నాడు ఆరాత్రి పడుకోబోతూ, మర్నాడు వుదయం ఆ అమ్మాయివస్తే, హైద్రాబాద్ వదిలి వెళ్ళేలోగా వచ్చి ఆయన్ని దర్శనం చేసుకుంటానని.

* * *

చేతిగడియారం వంక చూసు

**ఇంద్రనాథ్ ఇంటర్వెల్ తర్వాత సినిమామీద కేంద్రీకరించలేకపోయాడు మనస్సుని. ఆ అమ్మాయి గుండెని తొలుస్తోంది. తనంటే మోజుపడిందని బాగాతెలిసిపోతోంది. ఇంటిదాకా వెంబడించాలా...**

కున్నాడు ఇంద్రనాథ్. పదీ నలభై అయింది. అయినా ఇంకా ఆ అమ్మాయి రాలేదు. పదకొండు దాకా ఎదురు చూడదలచుకున్నాడు. రాకపోతే లాడ్జికి వెళ్ళి తన బ్రీఫ్ కేస్ తీసుకుని డాక్టర్ల దగ్గరకి వెళ్ళాలనుకున్నాడు. అలా ఎదురు చూడటం చాలా థ్రిల్లింగ్‌గా వుంది ఇంద్రనాథ్‌కి.

"హలో మిష్టర్ ఇంద్రనాథ్"

గొంతు గుర్తుపట్టి డ్రయివింగ్ సీట్‌లో కూర్చున్నవ్యక్తి వంక చూసాడు.

ఆ అమ్మాయి!

తనముందు చాక్‌లెట్ కలర్ ఫియట్ కారు ఆగడం గమనించాడు కాని, కారులో వస్తుందనుకోలేదు. తలుపు తెరిచి చెప్పింది.

"ప్లీజ్ గెటిన్."

ముందు సీట్లో ఆమె ప్రక్కన కూర్చున్నాడు. తలుపు మూసాడు.

కారు నాంపల్లి వైపు బయలుదేరింది.

"థాంక్‌యు" అన్నాడు ఇంద్రనాథ్.

"దేనికి?"

కిల కిలా నవ్వింది.

"వచ్చినందుకు.... ముందు జరగబోయే వాటికి."

"ఏం జరుగుతాయి?"

ఇంద్రనాథ్ ఆమె మోకాలిమీద కుడి చేతిని వేసి మృదువుగా నొక్కా_డు.

"పెళ్ళయిందా?" అడిగాడు.

తల వూపింది.

"ఎక్కడ వుండేది?"

జవాబు చెప్పలేదు. కారు నాంపల్లినుంచి లకడీకాపూల్ వైపు వెళ్తోంది.

"మీ ఇంటికా?"

"స్నేహితురాలింటికి"

"అక్కడ ఎవరూవుండరా?"

"మనకి ఇబ్బంది వుండదు.... మీరేంచేస్తూంటారు?"

"సినిమాలు చూస్తూంటాను. చూడనప్పుడు మెడికల్ రిప్రజెంటేటివ్‌ని కాబట్టి డాక్టర్ల దగ్గరకి వెళ్తూంటాను."

"ఎక్కడ వు ేది?"

"ఈ వూరు ‌ ు. ఆఫీస్ పని మీద వచ్చాను.. మీ ఆయన ఏంచేస్తారు?"

"వ్యాపారం"

"ఆఫీస్‌కెళ్ళ ."

"కలకత్తా. వ్యా ారం పనిమీద. రేపు రాత్రి వస్తార మళ్ళీ."

కారు మాసాబ్ టేంక్ దాటి బంజారాహిల్స్ వై ు వెళుతోంది. ఇంద్రనాథ్ అది ెప్పుడూ ఆ ప్రాంతం వైపు రా ు. ఖరీదయిన బంగళాల వంక చూస్తున్నాడు ఆసక్తిగా.

అయిదు నిముషాల తర్వాత కారు ఓ పెద్దగేటులోంచి కాంపౌండ్‌లోకివెళ్ళి, పెద్దబంగళా పోర్టికోలో ఆగింది,

"రండి" అన్నది ఆమె దిగి.

సంశయించాడు ఇంద్రనాథ్.


"ఇట్సాల్‌రైట్, కమ్ విత్‌మి" అన్నది లోపలకి నడుస్తూ.

ఇంద్రనాథ్ ఆమె వెంట లోపలికినడిచాడు. బంగళాలో ఎవరూ వున్న సూచనలు లేవు.

బంగళా వెనక పెద్ద తోట. పచ్చటి లాన్ మీద ఖరీదయిన ఓ కాశ్మీర్ కార్పెట్ పరిచి వుంది.

"బంగళాలో ఇద్దరు సర్వెంట్స్ వున్నారు. ఒకళ్ళకి చెముడు. ఇంకొకడు మార్కెటింగ్‌కి వెళ్లాడు. రాత్రికి కాని రాడు."

గడ్డి మీద కూర్చుంది. ఇంద్రనాథ్ గులాబీ పువ్వు ఒకటి కోసి ఆమె చేతికిచ్చాడు. అందంగా నవ్వింది.



# భాగ్యనగరవాసీ - ఆర్టీసీ

భరణి



కం॥ సిటీ బస్సులో పయనించి
కిటకిటమని కీలు కీలు కీల కాలున్
కటకట అటు నిటు నగున
నిటలాక్షునికైనగాని నీవా లెక్కా?

ఆ॥వె॥ కరము పైకి యెత్తి కడ్డీని చేపట్టి
పక్కవాడు కాలు త్రొక్క గునిసి
చమటకంపు కొంత శ్వా చికుదుపులో
వింత వింత 'ఫీట్సు' వేం పలయు

సీ॥ గంటపైనను పడిగాపులు చిన
చక్కగా నొకబస్సు చిక దాయె
అరుదుగా నయ్యది యరు ంచుచో దాని
నిర్ణీత స్థలమున నిలువద పె
నిలిచెనేనియు నందు నిల పండుటకునైన
రవ్వంత చోటు దుర్లభ నాయె
నక్రమంబుగ నన్ని సవ గాడ తీవిగా
సిబ్బంది 'హోల్డుల్లు' చేర గాయె

తే॥గీ॥ డబ్బు కక్కుర్తి జూపు కండక్టరాయె
పరమ దుర్భాషలాడు డ్రైవరులు నాయె
పైన యధికార్లు బధిరాంధ సేనయాయె
భాగ్యనగరము జనుల దౌర్భాగ్యమిదియు.

తే॥గీ॥ ఎపుడు తమబొజ్జ, తమ హాయి ధ్యేయమాయె!
నగటు మనిషిని జూడ యసహ్యమాయె!
దీక్ష సేవాను రక్తి సందేహమాయె!
అకట! నీతి నిజాయితీ యంతమాయె!!

తే॥గీ॥ ప్రజల గోడులు లేశమ్ము పట్టవాయె
సీటుకై ఒక్కచే కుమ్ములాట లాయె
ఎచట జూచిన రద్దీలు నెక్కువాయె
వర్ణనాతీత మార్టీసీ వారి తీరు!

తే॥గీ॥ మాట మాటకు నేదో కొట్లాట లాయె
బస్సు రాకపోకలు దైవ వశము నాయె
సాకు దొరికిన క్షణములో సమ్మెలాయె
పల్లటరమాన ఆర్టీసి ప్రతిభ లకట!

✱

---

పక్కన కూర్చున్నాడు,

"మీ పేరు చెప్పనే లేదు" అన్నాడు. ఇంద్రనాధ్‌కి ఇదంతా నిజమని నమ్మబుద్ధి కావటంలేదు. తనకింత అదృష్టం....

అతని ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూనవ్వింది గలగలా. ఇంద్రనాధ్ రెండు చేతులని అందుకుని తన నడుంచుట్టూ వేసింది.

రెండు నిముషాల తర్వాత బలంగా తన పెదవులని అతని పెదవులనుంచి వేరు చేసి అన్నది.

"ఇష్. ఇక్కడకాదు. కార్పెట్ మీదకి వెళదాం."

ఇంద్రనాధ్ నాలుగయిదు నిము షాలు కదలలేదు. తర్వాత నెమ్మ ది ఆరు బయటవున్న ఆ పచ్చ మీద కార్పెట్ వైపు దొర్లాడు. స్తూ ఆ అందాల రాసిని కూడా ల్లించాడు తనతోపాటుగామర్నాడు ధ్యంత్రందాకా వాళ్ళిద్దరూ బంజా హిల్స్‌లోని ఆ బంగళా, ఆ లాన్ ది బయటకి వెళ్ళలేదు.

* * *

దాదాపు ఎనిమిది నెలల తర్వాత రోజు ఆఫీస్ నించి ఇంటికివచ్చే కి ఇంద్రనాధ్ భార్య అతనికోసం పరు చూస్తోంది.

"ఏమిటీ డార్లింగ్? ఏమయింది? పిగాడు ఏడ్చిన గుర్తుగా ఎర్రగా చ్చి వున్న కళ్ళని చూసి.

నిప్పులు కురిసేలా చూసింది ఆవిడ.

"ఎంతకాలం నించి సాగిస్తున్నారీ శృంగార క్రీడలు?"

"ఏమిటి?" తత్తరపడ్డాడు ఇంద్రనాధ్.

"ఏమిటా? ఇది చదవండి."

ఓ వుత్తరం విసిరేసింది వుండ చుట్టి ఇంద్రనాధ్ మొహం మీదకి.

వంగి నేలమీద పడ్డదాన్ని అందు కుని విప్పతీసాడు. ఇంద్రనాధ్ స్నేహితుడు మస్కట్ నుంచి రాసిన వుత్తరం అది. అరబ్ దేశా దేశాలకని వెళ్లాడు సంవత్సరం క్రితం.

డియర్ ఇంద్రనాధ్,

ఎప్పటి నుంచి సినిమా నటుడి వయావు? ఇక్కడ నిన్న రాత్రి బ్లూఫిలిం వేస్తూంటే ఓ స్నేహి తుడు తీసుకెళ్లాడు అందులో హీరో హీరోయిన్స్ నగ్నంగా నాలుగ యిదు రకాలుగా ఆనందాన్ని జుర్రు కున్నారు. పచ్చగడ్డి మీద పరచిన ఎర్రటి కార్పెట్ మీద నువ్వు అద్భు తంగా నటించావు. ఆ హీరోయిన్‌ని నేను ఇండియా వచ్చినప్పుడు నాకు పరిచయం చేయాలి. తప్పుడు ఆ చిత్రాలన్నీ ఇక్కడ విడుదలయ్యే ఏర్పాటుచేయి.

కింద సంతకం వుంది. ఒక్క క్షణం ఇంద్రనాధ్‌కి ఆ వుత్తరం అర్థంకాలేదు.

✱